సాక్షి అనంతపురం

మంగళవారం । 7 । మే । 2024



చీనీ టన్ను రూ.32 వేలు

అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం చీనీకాయలు టన్ను గరిష్ట ధర రూ.32 వేలు పలికాయి.



కాలవ అండ.. కరిగిన కొండ

టీడీపీ రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు అండతో టీడీపీ నేతలు రెచ్చిపోతున్నారు. కొండలను కరిగించేస్తున్నారు. 8లో



జిల్లా అంతటా సోమవారం ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యాయి. ఉక్కపోత, వడగాల్పుల తీవ్రత అధికంగా ఉంది. గంటకు 6 నుంచి 10 కిలోమీటర్ల వేగంతో వడగాల్పులు వీచాయి.

న్యూస్‌రీల్

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట బందోబస్తు



ఎస్ఎస్‌బీఎన్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం అర్బన్: ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద బందోబస్తు అత్యంత పటిష్టంగా ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్ఎస్‌బీఎస్ కళాశాలలో రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించి, ఆర్ట్స్ కళాశాలలో శింగనమల నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లను కలెక్టర్ సోమవారం తనిఖీ చేశారు. ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఏవైనా సమస్యలు ఉన్నాయా అంటూ అక్కడ బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులను అడిగారు. బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అంతకు ముందు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని, అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి సిబ్బందికి తగిన ఆదేశాలిచ్చారు. ఫెసిలిటేషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా అవసరమైన వివరాలను ఓటర్లకు తెలియజేయాలన్నారు. అనంతరం అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి అక్కడ ఈవీఎంలు భద్రపరిచిన ఏర్పాటు స్ట్రాంగ్‌రూమ్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, రిటర్నింగ్ అధికారి జి.వెంకటేష్, తహసీల్దార్లు శివరామిరెడ్డి, హనుమాన్ నాయక్, ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

పేదల భూములు లాక్కొనేది బాబే



మాట్లాడుతున్న పైలా నరసింహయ్య

అనంతపురం కార్పొరేషన్: పేదలకు భూములిచ్చింది సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అయితే, గతంలో పేదల భూములను లాక్కున్నది చంద్రబాబు అని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య విమర్శించారు. సోమవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు అండ్ కో చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మడం లేదన్నారు. బాబుకు వత్తాసు పలికే ఈటీవీ చానలే గతంలో ల్యాండ్ టైటిలింగ్ చట్టంతో రైతుల భూములకు భద్రత ఉంటుందని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. 2019లో ఈ చట్టాన్ని చేసేటప్పుడు అసెంబ్లీలో టీడీపీ మద్దతునిచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా భూకబ్జాలకు తెర పడుతుందని స్వయంగా టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ చెప్పారన్నారు. భూ హక్కుల పరిరక్షణే ఈ చట్టం ముఖ్య ఉద్దేశమన్నారు. చట్టం అమలులోకి వస్తే ప్రభుత్వమే ప్రజల భూములకు గ్యారంటీ ఇస్తుందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టిందన్నారు. 35 లక్షల ఎకరాలను నిషేధిత జాబితా నుంచి తొలగించిందన్నారు. 28 లక్షల ఎకరాల అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులను కల్పించినట్లు పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేదలకు మేలు చేయాలని చూస్తుందే కానీ, అన్యాయం చేయదని స్పష్టం చేశారు.

వలస నేత.. అక్రమాల కలబోత

హత్యలు టు నాటుసారా వయా పేకాట



ఆయన పేరు చెబితే చాలు అరాచకాలు, దౌర్జన్యాలు గుర్తుకొస్తాయి. ప్రజాప్రతినిధిగా ఉన్న సమయంలో చేసిన అక్రమాలతో అవినీతికి పర్యాయపదంగా మారారు. ఆయన అక్రమాలను రాసుకుంటూ పోతే ఓ గ్రంథాన్నే తయారు చేయవచ్చు. ఒక కంపెనీకి సాధారణ వాచ్‌మెన్‌గా జీవితం ప్రారంభించిన ఆయన... నలుగురి హత్యలో పాలుపంచుకున్నారు! దాన్నే పునాదిగా మార్చుకున్నారు. అలా మొదలైన ఆయన అరాచక ప్రస్థానం.. రాజకీయాలకు పాకింది. తన ప్రాపకం కోసం ఇష్టారాజ్యంగా పార్టీలు మారారు. అక్రమ పంథా మాత్రం వీడలేదు. తన అవకాశవాదాన్ని గమనించిన సొంత ఇలాకా ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధమయ్యారని గ్రహించిన సదరు నేత ఏకంగా జిల్లానే విడిచి మన జిల్లాకు వలస వచ్చేశారు.

- నలుగురి హత్య కేసులో నిందితుడు
- గతంలో ఎమ్మెల్యే స్టిక్కర్లు వేసుకొని కర్ణాటక మద్యం రవాణా
- మాన్యం భూములను చెరబట్టిన ఘనుడు
- సొంత ఇలాకాలో చేయని అరాచకమంటూ లేదు
- ప్రజలు గుణపాఠం చెబుతారని ఇక్కడికి వలస

గుంతకల్లు: అనుచరులతో నాటునారా అమ్మించడం, కర్ణాటక మద్యం తీసుకొచ్చి సొమ్ము చేసుకోవడం, కంకర, ఇసుక, బంగారం అక్రమ రవాణా, పేకాట తదితరాలన్నీ ఆయన ఆదాయ వనరులు. నియోజకవర్గాన్ని ఒక రకంగా ఆయన సామ్రాజ్యంగా భావించేవారని చెబుతారు. అంటే ఆ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ ఆయనకు కప్పం కట్టాల్సిందే అన్న మాట. నాలుగు డబ్బులు సంపాదించే ప్రతి వ్యాపారీ ఆయన అడిగినంత చెల్లించుకోవాల్సిందే. తన ఇలాకాలోని సహకార బ్యాంకులు కూడా నెలనెలా రూ. లక్షల్లో ముడుపులు చెల్లించాల్సి వచ్చేదని, ఆఖరుకు జాతరలు, దేవరలు చేయాలన్నా ఆయన 'గుమ్మం' ముందుకు వెళ్లి ముడుపుల మూటలు ముట్టజెప్పాల్సి వచ్చేదని అక్కడి ప్రజలు చెబుతారు.

హత్యలతో ప్రారంభం

అరాచక నేత రాజకీయ జీవితం నాలుగు హత్యలతో ప్రారంభమైనట్లు విశ్వసనీయంగా తెలిసింది. బతుకు దెరువు కోసం పక్క రాష్ట్రంలోని ఓ గ్రామానికి 1990లో వలస వెళ్లిన ఈయన.. అక్కడి ఒక ఫ్యాక్టరీలో వాచ్‌మెన్‌గా చేరారు. 1994లో ఆ ఫ్యాక్టరీలో నాలుగు హత్యలు జరగ్గా.. వాటిలో పాలుపంచుకున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ కేసులో పోలీసులు ఈయనను రెండో నిందితుడిగా చేర్చారు. ఆ తర్వాత కొద్ది రోజులకే జైలు నుంచి బెయిల్‌పై బయటకు వచ్చిన ఈయన.. హత్యల్లో పాలుపంచుకున్నాననే విషయాన్నే అర్హతగా మార్చుకున్నారు. అప్పట్లో టీడీపీలోని ఓ ముఖ్య నేత అనుచరుడిగా మారారు. ఆ మాటున నాటుసారా సరఫరా చేయడం ప్రారంభించి డబ్బు వెనకేసుకున్నారు. దాన్నే పెట్టుబడిగా మార్చుకుని అప్పట్లో టీడీపీ తరఫున ఎంపీటీసీగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత కొన్ని రోజులకే జెడ్పీటీసీగా పోటీ చేసి గెలిచారు. 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం అదృష్టం కలిసొచ్చి ఎమ్మెల్యేగా ఎన్నికై రాష్ట్ర స్థాయి పదవిని వెలగబెట్టారు. అయితే, తన ప్రాపకం కోసం పార్టీలు మారడాన్ని అలవాటుగా మార్చుకున్న ఈయన కొంత కాలం క్రితమే టీడీపీలో చేరి.. సొంత ఇలాకాకు పక్కనే ఉన్న మన జిల్లాలోని నియోజకవర్గ టీడీపీ టికెట్ దక్కించుకున్నారు.

ఇదిగో చిట్టా...

అక్రమ సంపాదన కోసం ఈ అరాచక నేత తొక్కిన అడ్డదారులను ఆయన సొంత ఇలాకాలో ఎవరిని అడిగినా పూసగుచ్చినట్లు వివరిస్తారు. అలా వారు తెలిపిన మేరకు.. నియోజకవర్గంలోని కంకర క్రషర్ మిషన్ల యాజమానుల నుంచి కమీషన్ కింద రోజుకు లక్ష రూపాయలు తీసుకునే వారు. కర్ణాటక నుంచి అక్రమంగా మద్యం తీసుకువచ్చి రోజుకు లక్షన్నర వరకూ సంపాదించే వారు. మద్యం తరలిస్తున్న వాహనాల ముందు వెళ్తున్న కార్లకు ఎమ్మెల్యే స్టిక్కర్లు వేసి మేనేజ్ చేసేవారు. అధికారులను బెదిరించి ఉపాధి హామీ పథకం నిధుల్లో 10 శాతం పర్సెంటేజీ వసూలు చేసేవారు. నియోజకవర్గంలో ఉన్న 8 సహకార సంఘాల నుంచి నెలానెలా రూ.3 లక్షలు దండుకునే వారు. ఓ వ్యక్తిని బినామీగా ఉంచుకుని బంగారం జీరో బిజినెస్ చేయిస్తూ ప్రభుత్వానికి కోట్ల రూపాయల పన్ను ఎగ్గొట్టారు. అదే బినామీతో తన ఇలాకాలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదురుగా వాల్మీకి హాస్టల్‌కు చెందిన సల్థాన్ని రూ. రెండున్నర కోట్లకు కొనుగోలు చేశారు. తన అనుచరుడు నారాయణ ద్వారా స్వగ్రామంలో పేకాట స్థావరం నడుపుతూ కమీషన్ల రూపంలో రోజూ రూ.10 లక్షలు దండుకునేవారు.

- ఈ అరాచక నేతకు ప్రజలంటే లెక్కలేదు. దేవుడంటే భయం లేదు. అందుకే నియోజకవర్గంలోని అన్ని దేవదాయ శాఖ భూములు, ఆలయ, దర్గా హుండీ ఆదాయాలు తన ఆధీనంలో ఉంచుకున్నారు. కసాపురం ట్రాళ్ల చెన్నకేశవస్వామి హుండీ ఆదాయం, గద్దెరాళ్ల మారెమ్మ దేవర, హుండీ ఆదాయం నేరుగా ఆయనకే చేరేది. ఆస్పరి మండలం వీరభద్రస్వామి పిడకల సమరం, ఉత్సవ ఆదాయం, ములుకుంద దస్తగిరిస్వామి ఉరుసు ఆదాయం అరాచక నేత జేబుల్లో పడేది. దేవరగట్టు ఆలయ చైర్మన్‌గా తన సోదరుడిని ఉంచి ఏడాదికి రూ.5 లక్షలతో పాటు ఆలయ భూముల నుంచి వచ్చే కౌలు, ధాన్యం తీసుకునేవారు. ఇక హొళగుంద మండల కేంద్రానికి దగ్గరగా ఉన్న ఆంజనేయస్వామి ఆలయానికి చెందిన దాదాపు 100 ఎకరాల భూమి ఈ అరాచక నేత ఆధీనంలోనే ఉంది. చిప్పగిరి మండలం భంభం స్వామి ఉరుసు నిర్వాహకులు ఏడాదికి రూ. రెండు లక్షల కప్పం కట్టేవారు.
- 2020 ఏడాదిలో ఆస్పరి మండలంలోని ఆస్పరి, చిన్నహోతూరు గ్రామాల పరిధిలోని 156 ఎకరాల ఇట్టినా కంపెనీకి చెందిన భూములను బినామీల పేరిట కొనుగోలు చేశారు. తన అక్రమ సంపాదనతో బెంగళూరులో ఒక రిసార్ట్, శిరిగుప్పలో 200 ఎకరాల తరి భూమి కొనుగోలు చేశారు. హైదరాబాద్, విజయవాడ నగరాల్లో విలువైన స్థలాలు, బంగళాలు ఉన్నాయి.
- ఆలూరులో బోయ సామాజిక వర్గానికి చెందిన వారి నుంచి 50 సెంట్ల స్థలం కొనుగోలు చేశారు. రూ.50 లక్షల విలువ చేసే ఆ స్థలాన్ని రూ.20 లక్షలకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు సమాచారం. అలాగే, 167 హైవే కాంట్రాక్ట్ కంపెనీ సహకారంతో తన ఇంటి నిర్మాణానికి కావాల్సిన సామగ్రి సమకూర్చుకుని రూ. 1.50 కోట్ల విలువైన బంగ్లా నిర్మించుకున్నారు.
- వేదవతి ప్రాజెక్టు కాంట్రాక్టర్ నుంచి ముందస్తుగా రూ.18 కోట్ల ముడుపులు, నగరడోణ రిజర్వాయర్ కాంట్రాక్టర్ నుంచి రూ.6 కోట్లు కొట్టేసినట్లు ప్రచారం నడుస్తోంది. ఇక ఎల్ఎల్‌సీ కాలువ మరమ్మతు కాంట్రాక్ట్ పొందిన కాంట్రాక్టర్ల నుంచి రూ.40 కోట్లు వసూలు చేసినట్లు సమాచారం.

'గుమ్మనూరు'ను అనర్హుడిగా ప్రకటించాలి



మాట్లాడుతున్న ఉదయ్‌కిరణ్

గుంతకల్లు: ఎన్నికల ఉల్లంఘనకు పాల్పడిన టీడీపీ గుంతకల్లు అభ్యర్థి గుమ్మనూరు జయరాంను అనర్హుడిగా ప్రకటించాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు డేరంగుల ఉదయ్‌కిరణ్ డిమాండ్ చేశారు. సోమవారం గుంతకల్లులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ ఏప్రిల్ 29న గుత్తి మండలం బాచుపల్లి జరిగిన ఎన్నికల ప్రచారంలో కోడ్ ఉల్లంఘించారన్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డి, ఆయన బామ్మర్ది శ్రీనివాస్ రెడ్డితో పాటు సీఎం జగన్ మోహన్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. 'మేము తలచుకుంటే ఏమైనా చేస్తాం..మిమ్మల్ని ఎవరూ కాపాడలేరు' అంటూ బెదిరించారని గుర్తు చేశారు. వీరి ఆగడాలతో గుంతకల్లు నియోజకవర్గ ప్రజలు బెంబేలెత్తిపోతున్నారన్నారు. సీఎం,ఎమ్మెల్యేలనే భయపడిస్తున్నారంటే ఇక సామాన్యుల పరిస్థితేంటో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ విషయమై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయగా, వారిపై కేసు నమోదు చేసిన అనంతరం తీసుకున్న చర్యల గురించి తక్షణమే తెలియజేయాలని కలెక్టర్‌ను కమిషన్ ఆదేశించినట్లు తెలిపారు. క్రిమినల్ మనస్తత్వం ఉన్న గుమ్మనూరు జయరాంకు ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దశరథ్‌రెడ్డి, నూర్‌నిజామి, ఫ్లయింగ్ మబు, ఖలీల్, వలీ తదితరులు పాల్గొన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై టీడీపీ దుష్ప్రచారం

- ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే చంద్రబాబు ఎత్తుగడలు
- వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎల్‌కే సుధీంద్రనాథ్



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎల్‌కే సుధీంద్రనాథ్, చిత్రంలో అధ్యక్షుడు ఉమాపతి, నాగన్న

అనంతపురం కార్పొరేషన్: ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై టీడీపీ దుష్ప్రచారం చేస్తోందని వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎల్‌కే సుధీంద్రనాథ్, జిల్లా అధ్యక్షుడు గాజుల ఉమాపతి అన్నారు. సోమవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ల్యాండ్ టైటిలింగ్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిందన్నారు. నీతి ఆయోగ్ పంపిన రఫ్ డ్రాఫ్ట్ ముసాయిదా రాజ్యాంగానికి లోబడి లేదని, ప్రజలకు మంచి చేసే విధంగా లేదని మొదటిసారి రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అనుగుణంగా సహజ న్యాయ సూత్రాలను అనుసరించి మార్పు చేసుకోవచ్చని తెలియజేసిందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని దృష్టిలో ఉంచుకుని, పేద ప్రజలకు న్యాయం చేసేలా బిల్లు తయారు చేసి అసెంబ్లీలో ఆమోదించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. చట్టం లోపభూయిష్టమని, ప్రజలకు అన్యాయం జరుగుతుందని చెప్పే టీడీపీ నాయకులు, బిల్లును ప్రతిపాదించిన కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు.

ఎమ్మెల్యే పయ్యావుల మెచ్చుకోలేదా?

అసెంబ్లీలో బిల్లు పెట్టినప్పుడు టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఈ చట్టం ప్రయోజనకరమని, దీనిపై తమకు ఎలాంటి అభ్యంతరాలు లేవని అసెంబ్లీ సాక్షిగా మాట్లాడింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. 'ఈటీవీ' చానల్‌లో కూడా మంచి చట్టమని, గతంలో రెండు పట్టాదారు పాసు పుస్తకాలు ఇచ్చే వారని, అలా కాకుండా ఒకే డాక్యుమెంట్ ఇస్తారని చెప్పింది వాస్తవం కాదా? అన్నారు. ప్రజలు కోర్టులకెళ్లి ఇబ్బందులు పడతారనడం హాస్యాస్పదమన్నారు. చట్టానికి సంబంధించి ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత హైకోర్టుకు వెళ్లారని, ఈ క్రమంలోనే కోర్టు స్పందిస్తూ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత రావాలని, రాజ్యాంగ విరుద్ధంగా ఉంటే అప్పుడు చూస్తామని, దీనిపై ఎక్కడా మాట్లాడకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. అయినా, టీడీపీ అధినేత చంద్రబాబు ఎల్లో మీడియా ద్వారా ఎత్తుగడలు వేస్తున్నారన్నారు. ఇది కచ్చితంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనే అని స్పష్టం చేశారు.చట్టం పూర్తిగా అమలులోకి రావాలంటే భూముల సర్వే జరగాలని, ఆ తర్వాత ప్రభుత్వం టైటిలింగ్ అధికారులు, అప్పిలేటింగ్ అధికారులను నియమించి, గెజిట్ నోటిఫికేషన్ ఇస్తే అప్పుడు పరిపూర్ణంగా అమలులోకి వచ్చినట్లవుతుందన్నారు. అమెరికా, ఆస్ట్రేలియా తదితర ప్రాంతాల్లో ఇలాంటి చట్టం మంచి ఫలితాలను ఇచ్చిందని వివరించారు. ఇక్కడ కూడా చట్టం అమలులోకి వస్తే పేదలకు న్యాయం జరుగుతుందని నీతి ఆయోగ్ చెప్పిందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం ద్వారా భూస్వాములు నష్టపోతారని భావించి, టీడీపీ దాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూడడం భావ్యం కాదన్నారు. సమావేశంలో శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి నాగన్న తదితరులు పాల్గొన్నారు.

సజావుగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

- ఇప్పటి వరకు 17,391 మంది వినియోగం
- జాబితాలో పేరులేని వారికి నేరుగా వెళ్లి ఓటు వేసే అవకాశం
- కలెక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం అర్బన్: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ విధుల్లోని ఉద్యోగులకు చేపట్టిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జిల్లాలో సజావుగా సాగుతోందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.వినోద్ కుమార్ అన్నారు. పోస్టల్ బ్యాలెట్ వివరాలను కలెక్టర్ సోమవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూభవన్‌లో విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాల్లోని ఫెసిలిటేషన్ సెంటర్లలో మండలానికి ఒక కౌంటర్ చొప్పున, అలాగే అనంతపురం అర్బన్‌లోని ఫెసిలిటేషన్ సెంటర్‌లో 13 కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ విధుల్లో 26,150 మంది ఉన్నారన్నారు. వీరికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ఈనెల 3వ తేదీన ప్రారంభమైందన్నారు. ఇప్పటి వరకు 17,391 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు.

నేడు, రేపు అవకాశం

ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలనేది ఎన్నికల కమిషన్ ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌కు ఫారం-12 ద్వారా దరఖాస్తు చేసుకున్నా జాబితాలో పేరు రాలేదంటూ కొన్ని ఫిర్యాదులు వచ్చాయన్నారు. జాబితాలో పేరులేని వారు మంగళ, బుధవారాల్లో (7,8 తేదీల్లో) ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటలలోపు ఫెసిలిటేషన్ సెంటర్‌కు వెళ్లి అప్పటికప్పుడు ఫారం-12 తీసుకుని ఓటు వేయవచ్చన్నారు. అయితే డ్యూటీ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు.

హోమ్ ఓటింగ్..

జిల్లాలో హోమ్ ఓటింగ్ (ఇంటివద్దనే నుంచే ఓటింగ్) ప్రక్రియ కూడా సాగుతోందన్నారు. పోల్ టీమ్ మొదటి సారి వెళ్లినప్పుడు ఓటరు అందుబాటులో లేకపోతే రెండవసారి కూడా వెళుతుందన్నారు. జిల్లాలో వయసు 85 ఏళ్ల పైబడిన వారు 618 మంది, దివ్యాంగులు 629 మంది మొత్తం 1,247 మంది ఉన్నారన్నారు. ఇందులో ఇప్పటి వరకు 85 ఏళ్ల పైబడిన వారు 119 మంది, దివ్యాంగులు 177 మంది మొత్తం 296 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. సర్వీస్ ఓటర్లకు 2,081 మంది ఉంటే వారందరికీ పోస్టల్ బ్యాలెట్ పంపించామన్నారు. కౌంటింగ్ రోజు ఉదయం 7.59 గంటల వరకు వచ్చే వాటిని స్వీకరిస్తామన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.




ఆత్మకూరు మండలం ముట్టాలలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నిర్వహించిన ప్రచారంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజలు, (ఇన్‌సెట్) మాట్లాడుతున్న ప్రకాష్ రెడ్డి




కణేకల్లు మండలం పూలచర్లలో రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్న జనం (ఇన్‌సెట్) మాట్లాడుతున్న మెట్టు



యల్లనూరులో ప్రచారం చేస్తున్న శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరా



బ్రహ్మసముద్రం మండలం పిల్లలపల్లిలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్యకు గజమాలతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

మరింత మేలుకు ఆశీర్వదించండి

పోలింగ్ దగ్గర పడుతున్న కొద్దీ ప్రచార హోరు ముమ్మరమవుతోంది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మేలును ఆ పార్టీ అభ్యర్థులు వివరిస్తున్నారు. మరింత మేలు చేసేందుకు సీఎం జగన్‌కు మద్దతు పలకాలని కోరుతున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



తాడిపత్రిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



గుంతకల్లు మండలం నల్లదాసరపల్లిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్



ఉరవకొండ మండలం రాకెట్లలో ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వ రోడ్‌షోలో పాల్గొన్న ప్రజలు

కాలవ అండ .. కరిగిన కొండ!

- రాయల్టీ ఎగొట్టి రూ.కోట్లు కొల్లగొట్టిన టీడీపీ నాయకులు
- నేమకల్లు చుట్టూ టీడీపీ కార్యకర్తల క్వారీలే
- అక్రమార్జనను ఎన్నికల్లో విచ్చలవిడిగా ఖర్చు పెట్టేందుకు సిద్ధమైన యజమానులు
- కాలుష్యం భరించలేకపోతున్న ప్రజలు



నేమకల్లు వద్ద క్వారీలో తవ్వకాలు (ఫైల్)



క్రషర్ యూనిట్ నుంచి వెలువడుతున్న కాలుష్యం (ఫైల్)

రాయదుర్గం: జిల్లాలోనే పవిత్ర పుణ్యక్షేత్రాలకు ఆలవాలమైన బొమ్మనహాళ్ మండలం నేమకల్లులో ప్రకృతి సంపదను మాజీ మంత్రి, ప్రస్తుత టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు అనుచరులు అడ్డగోలుగా దోచేశారు. కొండలను కరిగించేసి కూడబెట్టిన అక్రమార్జనతో ఈ ఎన్నికల్లో ఎలాగైన గెలవాలన్న లక్ష్యంతో విచ్చలవిడిగా ఖర్చు పెడుతున్నారు.

పథకం ప్రకారమే లూటీ

నేమకల్లు చుట్టూ ఒకప్పుడు దట్టమైన కొండలు, ఆహ్లాదాన్ని పంచే వాతావరణం కనిపించేది. గత టీడీపీ ప్రభుత్వంలో ఈ కొండలపై ఆ పార్టీకి చెందిన కొందరు పెత్తందార్ల కన్నుపడింది. ఈ క్రమంలో అప్పట్లో మంత్రిగా ఉన్న కాలవ శ్రీనివాసులుతో ఒప్పందం చేసుకుని మెజారిటీ క్వారీలను దక్కించుకున్నారు. సర్వే నంబర్ 253లో 31 క్వారీలు, స్టోన్ క్రషర్ల నిర్వహణకు మైన్స్ అండ్ జియాలజీ అధికారుల నుంచి అనుమతులు పొందారు. అనంతరం నిబంధనలకు విరుద్ధంగా రాయి తవ్వకాలు జరిపి ప్రకృతి సంపదను కొల్లగొట్టారు. ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించకుండా కర్ణాటకలోని బళ్లారి ప్రాంతానికి విలువైన రాయిని తరలించి రూ.కోట్లు కూడబెట్టారు. ఇలా కూడబెట్టిన అక్రమార్జనను కాలవతో చేసుకున్న ఒప్పందం మేరకు ఈ ఎన్నికల్లో టీడీపీ విజయానికి ఇష్టానుసారంగా ఖర్చు పెడుతున్నారు.

కాలుష్యం కాటేసింది

టీడీపీ హయాంలో సాగించిన అక్రమ తవ్వకాలు, క్రషర్ యూనిట్ల వల్ల నేమకల్లు ప్రాంతంలో కాలుష్యం పెరిగిపోయింది. గొర్రెలు, మేకలు, ఇతర మూగజీవాలతో పాటు పంటపొలాలు, మనుషులపై కాలుష్య ప్రభావం చూపింది. పేలుడు పదార్థాలను యథేచ్ఛగా వినియోగించడం వల్ల కొన్ని ఇళ్లు బీటలు వారాయి. క్వారీ లీజు దక్కించుకున్న టీడీపీ నాయకుల అక్రమాలను భరించలేక చివరకు గ్రామస్తులు, రైతులు అప్పట్లో జాతీయ హరిత ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. విషయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన ట్రిబ్యునల్ ప్రతినిధులు వాస్తవాలను గుర్తించి వెంటనే క్వారీలను మూతేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ప్రమాదకరంగా ఉన్న 20 క్వారీలు మూతేసినట్లు సమాచారం.

నాటి రోజులు వద్దే వద్దు

టీడీపీ వస్తే మళ్లీ క్వారీలు తెరుస్తారనే భయం ప్రజల్లో అప్పుడే వణుకు పుట్టిస్తోంది. నాటి రోజులు వద్దంటే వద్దంటూ నేమకల్లు పరిసర ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్న ప్రజలు ముక్త కంఠంతో పేర్కొంటున్నారు. ఇటీవల సర్వే నంబర్ 253లో 7.080 హెక్టార్ల విస్తీర్ణంలో రోడ్డు మెటల్, బిల్డింగ్ స్టోన్ క్వారీల నిర్వహణకు జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియ చేపట్టారు. ఆ సమయంలో సర్పంచ్ సహా గ్రామస్తులంతా అడ్డుకున్నారు. టీడీపీ వస్తే ఇలాంటి క్వారీలన్నీ తప్పక తెరిపిస్తారని ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

అక్రమ క్వారీలు అడ్డుకుంటాం

అక్రమ క్వారీల నిర్వహణను అడ్డుకుంటాం. రాష్ట్ర ప్రభుత్వం కూడా అలాంటి వాటిపై ఇన్నాళ్లు ఉక్కుపాదం మోపింది. మళ్లీ వాటిని తెరిస్తే ఊరు శ్మశానమవుతుంది. తమ అనుకూల నాయకుడికి పట్టం కట్టించి మళ్లీ క్వారీలు దక్కించుకునే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఈ దుర్మార్గాన్ని ప్రజలు గుర్తించాలి. ప్రకృతి సంపద కొల్లగొట్టనిచ్చేది లేదు.

– కె.పరమేశ్వర, సర్పంచ్, నేమకల్లు

క్లుప్తంగా

నగర డీఎస్పీగా ప్రతాప్‌కుమార్

అనంతపురం: నగర డీఎస్పీగా టి.వి.వి.ప్రతాప్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

డీఐజీ బదిలీ

అనంతపురం: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అనంతపురం రేంజ్ డీఐజీ ఆర్ఎన్ అమ్మిరెడ్డిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. సోమవారం సాయంత్రం 5 గంటల్లోపు ఆయన రిలీవ్ కావాలని ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకుందాం

- మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు నత్త యోనరాజు



అనంతపురం టవర్‌క్లాక్: అట్టడుగు వర్గాలు అభ్యున్నతి కోసం బాటలు వేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకుందామని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు నత్త యోనరాజు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఓ ప్రైవేట్ లాడ్జీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాతనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి మొదలైందన్నారు. నవరత్నాల పథకాలతో పేదల జీవన ప్రమాణాలు మెరుగు పడ్డాయన్నారు. చంద్రబాబు మాయ మాటలు నమ్మి మోసకూడదన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌ను చేసుకుందామని పిలుపునిచ్చారు. సమావేశంలో మేడికొండ సునీల్, పెంచలయ్య పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌తోనే సంక్షేమం

- జిల్లా పాస్టర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు నెహెమ్యా నాగరాజు



ప్రచార కరపత్రాలను విడుదల చేస్తున్న బిషప్ ఐజాక్ వరప్రసాద్, జిల్లా పాస్టర్లు

అనంతపురం కల్చరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందాయని, ప్రాంతాల అభివృద్ధి సైతం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమైందని జిల్లా పాస్టర్ల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రెవరెండ్ నెహెమ్యా నాగరాజు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రానికి ఆత్మీయ అతిథిగా విచ్చేసిన రాయలసీమ అధ్యక్ష మండల బిషప్ రెవరెండ్ ఐజాక్ వరప్రసాద్‌ను జిల్లా పాస్టర్లు కలసి వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. అనంతరం ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో మరోసారి జగన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాల జీవితాల్లో సమూల మార్పులు వస్తాయన్నారు. సంక్షేమ రాజ్యంతో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. బిషప్ పరిధిలోని నాలుగు జిల్లాల్లో వైఎస్సార్‌సీపీ అఖండ మెజార్టీతో గెలిచేలా చర్చిల్లో మార్గదర్శనం చేయాలని బిషప్‌కు జిల్లా పాస్టర్లు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పాస్టర్లు వై.వాసు, అనిల్‌కాంత్, మనుష్యే, సాల్మన్‌రాజ్, జాకోబ్, ఫిలిప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో ఒకరి మృతి

గార్లదిన్నె: ద్విచక్ర వాహనాలు పరస్పరం ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన మేరకు... బెళుగుప్ప మండలం గంగవరం గ్రామానికి చెందిన క్రిష్టప్ప(52) ఆదివారం గార్లదిన్నెలో ఉన్న తన కుమార్తెను చూసేందుకు వచ్చాడు. రాత్రి కల్లూరుకు వెళ్లిన ఆయన అక్కడ పనిముగించుకున్న అనంతరం ద్విచక్ర వాహనంపై గార్లదిన్నెకు రాంగ్ రూట్‌లో వస్తుండగా ఎగువపల్లి సమీపంలో 44వ జాతీయ రహదారిపై కల్లూరుకు చెందిన రైల్వే ఉద్యోగి నరేంద్ర ముంటిమడుగు నుంచి ద్విచక్ర వాహనంపై వెళుతూ ఢీకొన్నాడు. ఘటనలో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గమనించి 108 అంబులెన్స్ ద్వారా క్రిష్టప్పను అనంతపురం సర్వజనాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. నరేంద్రను గుంతకల్లు రైల్వే ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ మహమ్మద్ తెలిపారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

ICON Jr. COLLEGE
SEVAMANDIR, HINDUPUR
WANTED FACULTY
Mathematics, Chemistry, Physics, Economics, Commerce, Civics, English, Hindi, Sanskrit, Telugu.
SALARY : 2.4 LPA to 6.0 LPA
Interested candidates can attend Walk-in-Interview from 7th to 11th May, 2024 from 10-00 AM to 4-00 PM with latest RESUME and PHOTOGRAPH
Venue: ENLIGHT DEGREE COLLEGE, SEVAMANDIR, HINDUPUR.
Email to : iconjrcollege@gmail.com
Ph : 6301272087, 9912349178, 9505506959

హోమ్ ఓటింగ్ ప్రక్రియ వేగవంతం చేయండి

- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్



అధికారులతో మాట్లాడుతున్న డాక్టర్ వినోద్‌కుమార్

రాప్తాడు రూరల్: ఎన్నికల ప్రక్రియలో భాగంగా హోమ్ ఓటింగ్‌ను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. అనంతపురం రూరల్ మండలం కురుగుంట పంచాయతీ అన్నేఫెర్రర్ కాలనీలో సోమవారం చేపట్టిన హోమ్ ఓటింగ్ ప్రక్రియను ఆయన పరిశీలించి, మాట్లాడారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు హోమ్ ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేయించడం అత్యంత కీలకమన్నారు. రూరల్ మండలంలో హోమ్ ఓటింగ్ కింద 39 మంది దరఖాస్తు చేసుకోగా ఇప్పటి వరకూ 11 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు అధికారులు వివరించారు. కలెక్టర్ వెంట ప్రిసైడింగ్ అధికారి దివాకర్‌రెడ్డి, లోకల్ సెక్టోరియల్ అధికారి, బీఎల్ఓలు ఉన్నారు.

పైకప్పు బండ పడి యువకుడి మృతి

పెద్దవడుగూరు: ఇంటి పైకప్పు బండ మీద పడడంతో ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు... పెద్దవడుగూరు మండలం రావులుడికి గ్రామానికి చెందిన సతీష్ కుమార్‌రెడ్డి (32) తన ఇంటి పైకప్పు మరమ్మతు నిమిత్తం సోమవారం ఉదయం చౌడు మట్టిని తొలగించాడు. మధ్యాహ్నం భోజనం ముగించుకున్న అనంతరం కాసేపు నిద్రకు ఉపక్రమించాడు. మంచి నిద్రలో ఉన్న సమయంలో పైకప్పు బండ విరిగి ఆయన తలపై పడింది. తీవ్ర గాయమైన సతీష్‌కుమార్‌రెడ్డిని కుటుంబసభ్యులు వెంటనే తాడిపత్రిలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్సకు స్పందించక ఆయన మృతి చెందాడు. ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య



ఖాసీంపీరా (ఫైల్)

గార్లదిన్నె: జీవితంపై విరక్తితో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన మేరకు... గార్లదిన్నె మండలం మర్తాడు చెందిన ఖాసీంపీరా (46)కు భార్య షాబీరా, ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. వ్యవసాయ కూలీ పనులతో జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులు తాళలేక సోమవార రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు.

పార్థుని ఎదుటే 'తమ్ముళ్ల' ముష్టి యుద్ధం

గోరంట్ల: టీడీపీలో వర్గవిభేదాలు మరోసారి బట్టబయలయ్యాయి. సోమవారం సాయంత్రం మండల పరిధిలోని మల్లాపల్లి గ్రామంలో టీడీపీ హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి పార్థసారథి, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లాపల్లి పంచాయతీ నాయకులు దేవ నర్సింప్ప, నరేష్ యాదవ్ వర్గాలు పార్థసారథి సమక్షంలో ముష్టి యుద్ధానికి దిగాయి. టీడీపీ మాజీ మండల కన్వీనర్, దేవ నరసింహప్ప, మల్లాపల్లి గ్రామానికి చెందిన నరేష్ యాదవ్‌కు కొంతకాలంగా పార్టీలో ఆధిపత్య పోరు సాగుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఇరువర్గాలు బలనిరూపణలో భాగంగా పరస్పర దాడులు చేసుకున్నాయి. కళ్లముందే నేతలు వాదులాడుకుంటూ పరస్పర దాడులకు దిగినా పార్థసారథి చూస్తూ మిన్నకుండిపోయారు. ఏ వర్గాన్ని మందలించినా ఓట్లు పోతాయన్న భయంతో అక్కడి నుంచి మెల్లగా జారుకున్నట్లు తెలుస్తోంది.

రాప్తాడులో మళ్లీ వైఎస్సార్‌సీపీదే విజయం

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి
- స్పష్టం చేస్తున్న సర్వే ఫలితాలు
- నియోజకవర్గానికి సంబంధించి లోకల్ మేనిఫెస్టో విడుదల



లోకల్ మేనిఫెస్టో విడుదల చేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ

రాప్తాడు రూరల్: రాప్తాడు నియోజకవర్గంలో రెండోసారి వైఎస్సార్‌సీపీ జెండా రెపరెపలాడబోతోందని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, రానున్న రోజుల్లో చేయబోయే అభివృద్ధి పనుల హామీలకు సంబంధించి 'లోకల్ మేనిఫెస్టో'ను సోమవారం సాయంత్రం అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మతో కలసి కలసి ఆయన విడుదల చేశారు. 12 నిమిషాల నిడివి గల వీడియోతో పాటు 8 పేజీల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రాప్తాడులో పరిటాల సునీత కంటే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి 23 శాతం ఓట్ల ఆధిక్యతతో ముందుంటాడని వివిధ సంస్థల సర్వే ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. రాష్ట్ర, కేంద్ర ఇంటిలిజెన్స్ విభాగాలతో పాటు వైఎస్సార్‌సీపీ చేయించిన సర్వేలు కూడా ఇదే అంశాన్ని చెబుతున్నాయన్నారు.

లోకల్ మేనిఫెస్టో ఇలా...

- రాప్తాడు నియోజకవర్గంలో 5 వేల ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్లు ఇప్పించాం. మూన్నెళ్లల్లో మరో 10 వేల ఇళ్లకు గ్యాస్ కనెక్షన్లు ఇప్పిస్తాం.
- కందుకూరులో మూసేసిన ఎఫ్‌సీఐ గోదామును తెరిపించి 400 మందికి, రామినేపల్లి వద్ద కొత్తగా నిర్మించిన గోదాములో దాదాపు వెయ్యిమందికి ఉపాధి కల్పించాం.
- రామినేపల్లి వద్ద సగం ధరకే ఎంఐజీ లేఔట్ల ఇంటి ప్లాట్లను వెయ్యి మందికి ఇచ్చాం. రానున్న రోజుల్లో మరో ఐదు వేలమందికి ఇవ్వబోతున్నాం.
- రూ. 300 కోట్లతో జాతీయ, రాష్ట్ర, ఆర్అండ్‌బీ, పంచాయతీ రోడ్లు పూర్తి చేశాం.
- సంక్షేమ పథకాల కింద అర్హులైన వారికి రూ. 3 వేల కోట్ల లబ్ధిని చేకూర్చాం.
- 50 వేల మందికి పింఛన్లు మంజూరు చేయించాం.
- 88 వేల మందికి రేషన్‌కార్డుల ద్వారా రూ.190 కోట్ల విలువైన బియ్యం అందేలా చర్యలు తీసుకున్నాం.
- 76 వేల మంది విద్యార్థులకు అమ్మ ఒడి, గోరుముద్ద, విద్యాకానుక ద్వారా లబ్ధి చేకూర్చాం. విద్యాదీవెన, వసతి దీవెన ద్వారా 42 వేలమంది విద్యార్థులు లబ్ధి పొందారు.
- ఆసరా, సున్నా వడ్డీ ద్వారా 72 వేలమంది మహిళలకు లబ్ధి చేకూరింది.
- 58 వేలమంది రైతులు రైతుభరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ అందుకున్నారు.
- మరోసారి అధికారంలోకి రాగానే కొత్తగా 15 విద్యుత్ సబ్‌స్టేషన్లు తీసుకొస్తాం.
- ఇప్పటికే 4 వేల ఉచిత బోర్లు వేయించాం. మరో 6 వేలు బోర్లు వేయిస్తాం.
- 10 వేలమందికి గేదెలు, ఆవులకు సంబంధించి రుణాలు ఇప్పిస్తాం.
- మూడు రిజర్వాయర్ల నిర్మాణం, జీడిపల్లి నుంచి పేరూరు డ్యాంకు ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్లిచ్చే పథకాన్ని రెండేళ్లలో పూర్తి చేస్తాం.
- గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల్లోని 51 గ్రామాలకు ఆర్నెళ్లలో తాగునీరు అందజేస్తాం.
- పీఏబీఆర్ నుంచి అనంతపురం రూరల్, ఆత్మకూరు, కనగానపల్లి మండలాల్లోని 110 గ్రామాలకు నాలుగు నెలల్లో ఇంటింటికి 16 గంటల పాటు తాగునీటి సరఫరా ఉండేలా చేస్తాం.
- 17 వేల ఇళ్లు మంజూరు చేయించాం. కొత్తగా మంజూరైన మరో 11 వేల గృహ నిర్మాణాలను రెండు నెలల్లో పూర్తి చేయిస్తాం.

పయ్యావుల అతి పెద్ద బ్లాక్‌మెయిలర్

- నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ రమణ, మైనార్టీ నాయకులు



రమణతో కలసి మాట్లాడుతున్న పార్టీ మైనార్టీ విభాగం నాయకులు

ఉరవకొండ: స్థానిక ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అతి పెద్ద బ్లాక్‌మెయిలర్ అని, ఈ ఎన్నికల్లో ఓటమి భయంతో నీచ రాజకీయాలకు ఒడిగడుతున్నాడని ఉరవకొండ నియోజకర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ బెస్త రమణ ధ్వజమెత్తారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ నాయకులపై పయ్యావుల కేశవ్ తప్పుడు ఆరోపణలు చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేయడాన్ని వారు తప్పు బట్టారు. కో–ఆప్షన్ సభ్యుడు పామిడి సలీం, వడ్ల సలీం, బొంబాయి సెట్ మైను మాట్లాడుతూ... మైనార్టీలు అత్యధికంగా నివసిస్తున్న 1వ వార్డులో టీడీపీ నేతలు కొంత మంది మహిళలను పంపి ఓటర్ల వ్యక్తిగత వివరాలు, వారి సెల్ నంబర్లు సేకరించారని గుర్తు చేశారు. ఈ విషయాన్ని గమనించిన వైఎస్సార్‌సీపీ నాయకులు అడ్డుకుని ప్రశ్నించడంతో తమపై కేశవ్ తప్పుడు ఫిర్యాదు చేశారని మండిపడ్డారు. ఇప్పటికే మతతత్వ బీజేపీతో కలిపి మైనార్టీల రిజర్వేషన్ రద్దు చేయడానికి సిద్ధమైన టీడీపీ వైఖరిపై మైనార్టీలు అసహ్యించుకుంటున్నారన్నారు. దీంతో ఓటమి భయం పట్టుకున్న కేశవ్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు తెరలేపారన్నారు. ఇలాంటి బెదిరింపులకు తాము భయపడేది లేదని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ జీఎంఎస్ మీరం బాషా, ఉరవకొండ పీఏసీఎస్ చైర్మన్ వడ్ల షెక్షావలి, పార్టీ మైనార్టీ విభాగం పట్టణ కన్వీనర్ పామిడి జాకీర్, జేసీఎస్ కన్వీనర్ బళ్లారి ఆసీఫ్, కపత్రాళ్ల బషీర్, జెండా జిలాన్, ఎంపీటీసీ వన్నూరుసాహెబ్, అయ్యర్ దాదు, జీఎంఎస్ షాకీర్, పామిడి తయ్యాబ్, బెళగళ్ షమ్ము, తాజు, టైలర్ శర్మాస్, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

సీడీ ఆస్పత్రిని సందర్శించిన డీఎస్‌హెచ్ జేడీ



రికార్డులు పరిశీలిస్తున్న డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ జేడీ డాక్టర్ సారలమ్మ

అనంతపురం మెడికల్: నగరంలోని పాతూరు సీడీ ఆస్పత్రిని ఏపీ వైద్య విధాన పరిషత్ డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సారలమ్మ సోమవారం సందర్శించారు. రోగులకందుతున్న సేవలపై ఆరా తీశారు. ఓపీ, ప్రసవాల రికార్డులు పరిశీలించారు. మార్గదర్శకాల ప్రకారం రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఓపీ సంఖ్య మరింత పెరగాలన్నారు. ఆమె వెంట డీసీహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, తదితరులున్నారు.

875 క్వింటాళ్ల చింతపండు రాక



మార్కెట్‌కు వచ్చిన చింత పండు

హిందూపురం అర్బన్: స్థానిక వ్యవసాయ మార్కెట్‌కు సోమవారం 875 క్వింటాళ్ల చింతపండు వచ్చింది. ఈ–నామ్ ద్వారా వేలం పాటలు నిర్వహించారు. కరిపులి రకం క్వింటా కనిష్టం రూ.8వేలు, గరిష్టం రూ.15వేలు, సగటు రూ.10వేలతో అమ్ముడుపోయింది. అలాగే ఫ్లవర్ రకం కనిష్టం రూ.4వేలు, గరిష్టం రూ.7,600, సగటు రూ.8వేలు ధర పలికింది. ఈ మేరకు మార్కెట్ యార్డు కార్యదర్శి జి.చంద్రమౌళి తెలిపారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం కావాలి

- కార్యకర్తల సమావేశంలో తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి
- కలసికట్టుగా పనిచేసి జగనన్నను సీఎం చేసుకుందామని పిలుపు



మాట్లాడుతున్న తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, చిత్రంలో శింగనమల అభ్యర్థి వీరాంజనేయులు, ఆలూరి సాంబశివారెడ్డి, తదితరులు

యల్లనూరు: ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే అంతిమ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పార్టీ కార్యకర్తలు, నాయకులకు తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సోమవారం శింగనమల నియోజకవర్గం యల్లనూరు మండలం తిమ్మంపల్లిలోని తన స్వగృహంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి హాజరయ్యారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వీరాంజనేయులు సీఎం వైఎస్ జగన్ దీవెనలతో ఎన్నికల బరిలో దిగారని, ఆయనను గెలిపించాలన్నారు. చిన్నపాటి మనస్పర్థలు ఏమున్నా సర్దుబాటు చేసుకోవాలని ఆలూరు సాంబశివారెడ్డి విన్నవించారు. పార్టీ అధికారంలోకి రాగానే వీరాంజనేయులు ద్వారా యల్లనూరు మండల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునేలా చూసే బాధ్యత తనదని పెద్దారెడ్డి భరోసానిచ్చారు. వీరాంజనేయులు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి కష్టాన్ని ఈ కొద్ది కాలంలోనే తాను క్షేత్రస్థాయిలో తిరిగి తెలుసుకున్నానన్నారు. ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటానన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిద్దె కుళ్లాయప్ప, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు పురుషోత్తంనాయుడు, ఎన్నికల పరిశీలకుడు శేఖర్‌రెడ్డి, జిల్లా నాయకురాలు పసుపులేటి పద్మావతమ్మ, సందీప్‌రాయల్, పార్టీ మండల కన్వీనరు వెంకటేష్‌నాయుడు, ఎంపీటీసీ ఆదినారాయణరెడ్డి, సచివాలయాల మండల కన్వీనరు ప్రభాకరరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కిరణ్, మాజీ ఉపసర్పంచ్ వెంకట్రామిరెడ్డి, నాయకులు నాగార్జునరెడ్డి, సర్వేశ్వరరెడ్డి, చంద్రమౌళీశ్వరరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

DMLT (బ్లడ్ టెస్ట్ కోర్స్)

■ ఇంటర్ Any గ్రూప్ పాస్ స్టూడెంట్స్‌కి DMLT (బ్లడ్ టెస్ట్) కోర్స్ నందు గవర్నమెంట్ సీట్స్, (ఫ్రీ ఎడ్యుకేషన్) హాస్టల్ వసతి కలదు. సంప్ర : జి. మురళీ, 9030661651, అనంతపురము. [A-784629]

ADMISSIONS

■ R.R. క్రిస్టియన్ కాలేజి ఆఫ్ నర్సింగ్, కర్నూలులో B.Sc(N), P.B.B.S.C(N)/ GNM (స్టాఫ్ నర్స్) & MSRR కాలేజి ఆఫ్ ఫిజియోథెరపి, కర్నూలులో (ఫిజియోథెరపి డాక్టర్) కోర్స్ మేనేజ్‌మెంట్ కోటా సీట్ల కొరకు సంప్ర: 94402 89937 [L-795784]

REAL ESTATE

TOLET

■ అనంతపురము, సాయినగర్, '0' క్రాస్ నందు షాపు RENT కేవలం 5 వేలు మాత్రమే. సంప్రదించండి. సెల్ : 6281267589. [A-901]

స్కూల్ లీజుకు కావలెను

■ అనంతపురము, శ్రీ సత్యసాయి జిల్లాలో, 1 to 7th (OR) 1 to 10th క్లాస్ వరకు, రన్నింగ్‌లో ఉన్న స్కూల్ అమ్మదలచినవారు / లీజుకు ఇవ్వదలచినవారు సంప్రదించండి. సెల్ : 7981065011. [A-1981]

SERVICES

BUSINESS OFFER

■ సొంతంగా వ్యాపారం లేదా తయారి కేంద్రం పెట్టాలనుకుంటున్నారా! మా వద్ద పేపర్‌ప్లేట్స్, కప్ సాంబ్రాణి, అగరుబత్తిలు, చాక్‌పీస్‌లు తయారి చేయుటకు మిషినరి, రా మెటీరియల్ కలదు. తక్కువ పెట్టుబడి అధిక ఆదాయం. 9908776516, 9515983309. [G-1484]

WANTED

■ వర్కర్స్ కావలెను. కనీసం 10వ తరగతి చదివిన వారు తమ బయోడేటాతో సంప్ర॥ # SLV బుక్‌స్టాల్, ATP. Cell : 9848080123, 8919542782. [A-1983]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ 3500/- మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 95026 15217 [M-1185066]

■ ఉద్యోగాలు: YMC నూతనంగా ప్రారంభిస్తున్న బ్రాంచ్‌లలో Job చేయుటకు యువతీ యువకులకు అవకాశం కలదు. Q: 10th, ఇంటర్, డిగ్రీ (P/F). Age: 18 to 30. నో ఫీజు. సెల్: 9177342337. [WA-7518]

■ ప్రణవ్ ప్రాపర్టీస్ నందు పనిచేయుటకు టీమ్ లీడర్స్, సేల్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్, మేనేజర్స్, యువతీయువకులు ఫ్రెషర్స్, హౌస్‌వైవ్స్, LIC ఏజెంట్స్ కావలెను. 9100501490. [A-784631]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ : 18K. Ph: 9640400073, 9160900024. [HA-100]

■ ప్రముఖ ఎయిర్‌పోర్టులో పనిచేయుటకు లోడింగ్ సూ॥వైజర్స్, హౌస్ కీపింగ్ సూ॥వైజర్స్, డ్రైవర్స్, కార్గో లోడర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జీతం: 25000/- 35000/-, రూమ్+భోజనం ఫ్రీ. ఫోన్: 9642281084 [H-788085]

■ ప్రముఖ బ్యాంకులలో పర్మినెంట్‌గా కం॥ ఆపరేటర్స్, క్లర్క్స్, అటెండర్స్, ఆఫీస్ అసిస్టెంట్స్, అకౌంటెంట్స్, క్యాషియర్స్ కా॥ Q: 10th-డిగ్రీ జీ॥ 28000/-. ఫోన్: 7981652556. [H-801617]

■ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12గంటలు డ్యూటీ, మగవారు మాత్రమే. జీతం: 13,000/-. వివరములకు సంప్రదించండి : 7288 004466. [NA-11695]

■ మీ ప్రాంతంలో పనిచేయుటకు టీచర్స్ కావలెను. ఉచిత ట్రైనింగ్ ఇవ్వబడును. ఎటువంటి రుసుము లేదు. Whatsapp. 7013518449. [G-8793]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ BELL INFRA ప్రాజెక్ట్ కొరకు అనుభవజ్ఞులైన మార్కెటింగ్ సిబ్బంది కావలెను. టీమ్ తో సహా వచ్చిన వారికి & హౌసింగ్ ప్రాజెక్ట్స్ నందు మార్కెటింగ్ చేయువారికి ప్రాధాన్యత. ప్రతి ఒక్క మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌కు ఆకర్షణీయమైన జీతం. ప్రారంభ వేతనం : 12,000 to 15,000. సంప్ర : 9989452444. [A-1982]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

గ్రామాల్లో జోరుగా వైఎస్సార్‌సీపీ ప్రచారం



ఆత్మకూరు మండలంలో ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

ఆత్మకూరు: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చేసిన అభివృద్ధి, ముఖ్యమంత్రి జగనన్న అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ఇంటింటికీ తిరిగి మేనిఫోస్టోను తెలియజేశారు. జగనన్నకు మద్దతుగా 96120 96120 నంబర్‌కు కాల్ చేయాలన్నారు. సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఎమ్మెల్యే 'అనంత'తోనే అభివృద్ధి



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న నాయకులు

అనంతపురం రూరల్: ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డితోనే అనంతపురం నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందింది. ఈ ఎన్నికల్లో అనంతను మరోసారి గెలిపించుకుంటేనే సంక్షేమం, అభివృద్ధి కొనసాగుతాయని వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ నాయకుడు రహీమ్ అన్నారు. సోమవారం రాజీవ్‌కాలనీ పంచాయతీ పరిధిలోని పొట్టిశ్రీరాములు నగర్‌లో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. సంక్షేమ పాలన కొనసాగి అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రాజేష్, బాషా, నాగేంద్ర, ముసలప్ప, హరి, బాలు, అనురాధ, షబీనా, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పర్యటన

చెన్నేకొత్తపల్లి: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మంగళవారం చెన్నేకొత్తపల్లి మండలంలో పర్యటించనున్నట్లు జెడ్పీటీసీ గోవిందరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. నాగసముద్రం, బసినేపల్లి, ప్యాదిండి తదితర పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం చేస్తారని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.


భక్తిశ్రద్ధలతో అక్కల్‌కోట్ మహారాజ్ ఆరాధన



నేత్రపర్వంగా సాగిన అక్కల్‌కోట్ మహారాజ్ గ్రామోత్సవం

అనంతపురం కల్చరల్: అవధూత అక్కల్‌కోట మహారాజ్ 146వ ఆరాధన సోమవారం నేత్రపర్వంగా సాగింది. స్థానిక హెచ్చెల్సీ కాలనీలోని వలీస్వామి ఆశ్రమంలో ఉదయం నగర సంకీర్తనతో ప్రారంభమై సాయంత్రం దాకా వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. మహాగణపతి హోమం, రుద్రాభిషేకాలను వేదపండితులు సుంకేసుల సత్యనారాయణ శాస్త్రోక్తంగా జరిపించారు. కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారికి సామూహిక కుంకుమార్చన జరిగింది. వందల సంఖ్యలో తరలి వచ్చిన భక్తజనం స్వామివారి జీవిత విశేషాలను తెలుసుకున్నారు. ఆశ్రమ నిర్వాహకుడు విజయ్‌కుమార్ నేతృత్వంలో సాయంత్రం నగరోత్సవం వేడుకగా సాగింది. కార్యక్రమంలో నాగేశ్వరరావు, ఉమామహేశ్వర్, నాగరాజు, చలపతిరెడ్డి, శివమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌లోకి మహీంద్రా కారు



నూతన కారును మార్కెట్‌లోకి విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం సెంట్రల్: మహీంద్రా ఎక్స్‌యూవీ 3ఎక్స్‌0 నూతన వాహనాన్ని మార్కెట్‌లోకి విడుదల చేశారు. సోమవారం జాతీయ రహదారిలోని ఎంజీబీ మొబైల్స్ షోరూంలో జరిగిన కార్యక్రమంలో సీఈఓ ఆదిత్యమాచాని మాట్లాడారు. అత్యాధునిక టెక్నాలజీ, సౌకర్యవంతమైన డిజైన్ ఈ కారు సొంతమని వివరించారు. కార్యక్రమంలో సేల్స్ ఏరియా మేనేజర్ వంశీకృష్ణ, సేల్స్ మేనేజర్ మస్తాన్‌వలీ తదితరులు పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచేలా అభివృద్ధి

- ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆదరించండి
- చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మొద్దు
- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి





ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిని భుజాలపై ఎత్తుకుని అభిమానం చాటుకున్న నాయకులు, మహిళలకు పథకాల కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ఆత్మకూరు: రాప్తాడు నియోజకవర్గాన్ని చరిత్రలో నిలిచేలా అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని పాపంపల్లి, ముట్టాల, గొరిదిండ్ల, గొరిదిండ్ల తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. తొలుత ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి ప్రజలు గజమాలలతో, పూలు చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దశాబ్దాలుగా పరిటాల కుటుంబం అధికారంలో ఉన్నా.. నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. దోచుకుని ప్రజలను నిలువునా మోసం చేశారని తెలిపారు. అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేయడానికి పరిటాల కుటుంబం, టీడీపీ ప్రభుత్వం మళ్లీ సిద్ధమైందని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం చంద్రబాబు ఇచ్చిన సూపర్‌సిక్స్‌లో కేవలం ఏడాదికే ఆ పథకాలు నెరవేర్చాలంటే రూ.లక్ష కోట్ల నిధులు అవసరమన్నారు. మరి చంద్రబాబు ఎక్కడి నుంచి నిధులు తెస్తారని ప్రశ్నించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన మీ బిడ్డ ప్రకాష్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించాలన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ముట్టాల గ్రామంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. వేల సంఖ్యలో తరలివచ్చి డప్పులతో ఊరేగించారు. కార్యక్రమంలో నాయకులు ధనుంజయ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి చంద్రశేఖర్ రెడ్డి, కన్వీనర్ లక్ష్మీనరసింహులు, యూత్ కన్వీనర్ గూలి కొండారెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పార్వతమ్మ, సర్పంచ్ తిరుపాలమ్మ, నాగరత్నమ్మ, ఎంపీటీసీ చిట్టెమ్మ, నాయకులు వాసుదేవరెడ్డి, బాలపోతన్న, మధు, వెంకట్రాముడు, శ్రీనాథ్‌రెడ్డి, ఫణిరెడ్డి, ముత్యాల రెడ్డి, వన్నూరప్ప, లక్ష్మిరెడ్డి, అక్కులన్న, మంజుల, ఓబయ్య, మల్లన్న, సద్దికూటి శివారెడ్డి, అంజినప్ప, మల్లేష్, ముత్యాలు, మాధన్న, పెద్దన్న, హనుమంతు నాయక్, పోతన్న, పోలన్న, నరసింహులు, రమేష్, గోవింద్, కేశవరెడ్డి, పోతిరెడ్డి, బుషిరెడ్డి, రాము నాయక్, అతిక్‌రెడ్డి, మహేష్ నాయక్, కొండారెడ్డి, అంజినప్ప, రంజాన్, సుశీల, రాజశేఖర్, కృష్ణానాయక్, శ్రీరాములు, ఓబుళపతి, తరుణ్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, వంశీ, పవన్, మల్లికార్జున పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

రాప్తాడు: వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యే, మంత్రిగా ఉన్న పరిటాల సునీత ప్రజలకు చేసింది శూన్యం. ఆమె హయాంలో నియోజకవర్గం అభివృద్ధి చెందలేదు. గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని ప్రసన్నాయపల్లి పంచాయతీలోని చిన్మయనగర్‌లో ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్‌తో కలిసి ఎన్నికల బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రసన్నాయపల్లి పంచాయతీని మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం రాప్తాడులో 100 ఇళ్లు, చిన్మయనగర్‌లో 100 ఇళ్లను కూల్చివేయడం జరిగిందన్నారు. ఇళ్లు కూల్చిన పరిటాల సునీత.. రోడ్లు వెడల్పులో భాగంగా రోడ్లను కూల్చివేశామని చెప్పారు. కనీసం రోడ్లు వేయలేదని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో 80 అడుగుల రోడ్డు నిర్మించడం జరిగిందన్నారు. పరిటాల సునీత ఓడిపోవడంతో 5 ఏళ్లు కల్పించలేదన్నారు. కొడుకు టికెట్ కోసం ధర్మవరం వెళ్లిందన్నారు. అక్కడా టికెట్ రాకపోవడంతో మళ్లీ చివరి నిమిషంలో ఇక్కడికి వచ్చిందన్నారు.

పండమేరు బ్రిడ్జిని పూర్తి చేస్తాం..

చిన్మయనగర్ రోడ్డును పూర్తి చేశాం. త్వరలోనే పండమేరు బ్రిడ్జిని కూడా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తెలిపారు. పంచాయతీలో 70 శాతం రోడ్లు పూర్తి చేశామన్నారు. ఇక్కడ ఉన్న ప్రభుత్వ భూమిని 280 ప్లాట్లుగా వేసి అమ్ముకున్నావారు ఉన్నారన్నారు. ఆ రోజు ప్లాట్లు అమ్ముకున్నా వారు మళ్లీ ఈ రోజు అక్కడా అక్రమించుకుని ఇళ్ల నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. అది ప్రభుత్వ భూమి అని అక్కడా 391 ప్లాట్లు వేసి జగనన్న కాలనీ కింద లేఅవుట్ వేసి 391 మందికి పట్టాలు పంపిణీ చేయాలని పట్టాలు సిద్ధం చేస్తున్న తరుణంలో కోర్టుకు వెళ్లి స్టేలు తీసుకురావడం జరిగిందన్నారు. గతంలో 280 ప్లాట్లు కొన్న వారు ఒక్కొక్క ప్లాటును రూ.30 వేలకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. అది ప్రభుత్వ భూమి అని.. అమ్మడానికి ఎవరికి హక్కు లేదని చెప్పామన్నారు. ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి తిరిగి రూ.30 వేల ప్రకారం రూ. 85 లక్షలు కట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గొర్రెలు, మేకల సొసైటీ చైర్మన్ నరసింహ గౌడ్, జెడ్పీ ఫ్లోర్ లీడర్ వెన్నపూస రవీంద్రా రెడ్డి, మాజీ సర్పంచ్ భూమిరెడ్డి సావిత్రి, ఎన్నికల విభాగం మండల ఇన్‌చార్జి సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ రామాంజనేయులు, మండల కన్వీనర్ శేఖర్, బీసీ సెల్ నాయకులు ఆది, నాయకులు వెన్నపూస లోకేశ్వర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకట రెడ్డి, విష్ణుకంచి రెడ్డి, కమణా రెడ్డి, విజయ్‌వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చిన్మయనగర్ బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



సభకు హాజరైన జనం

నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకోం

- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటిపై మేయర్ వసీం ఆగ్రహం



మాట్లాడుతున్న మేయర్ వసీం

అనంతపురం కార్పొరేషన్: దగ్గుపాటి ప్రసాద్ నోటికొచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని మేయర్ వసీం ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మేయర్ తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రూ.వందల కోట్ల అభివృద్ధి చేస్తుంటే.. డమ్మీ మేయర్ ఉన్నారంటూ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ విమర్శించడం దుర్మార్గమన్నారు. ఈ ఎన్నికల్లో దగ్గుపాటికి తప్పక బుద్ధి చెబుతామన్నారు. ఇటీవల చంద్రబాబు ప్రజాగళం సభలో దగ్గుపాటి చేసిన విమర్శలను ఖండించారు. నగరంలో రోడ్లు, కాలువలు వేయలేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలో రూ.1,045 కోట్ల అభివృద్ధి జరిగిందన్నారు. 40 ఏళ్లుగా పేరుకుపోయిన చెత్తను తొలగించడానికి రూ.26 కోట్లతో బయోమైనింగ్ ద్వారా చెత్త నిర్వహణ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్‌కు సంబంధించి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాలతో గతేడాది జూన్ 6న తాను ఢిల్లీలో కేంద్రమంత్రి ఉపేంద్ర యాదవ్‌ను కలసి, స్వయంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. అదే ఏడాది జులై 10న రూ.750 కోట్ల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. ఇందుకు సంబంధించి పత్రాలను మీడియాకు చూపారు. దగ్గుపాటి ఓ హత్య కేసులో నేరస్థుడని, ఇతడిని అభ్యర్థిగా ప్రకటించినప్పటి నుంచి నగరంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చొరవతో నగరంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రి బలోపేతం చేశామన్నారు. రూ.300 కోట్లతో సర్జికల్ బ్లాక్, ఎంసీహెచ్ బ్లాక్ మంజూరు, కొత్త పట్టణ ఆరోగ్య కేంద్రాల భవనాలను ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైఫుల్లాబేగ్, కార్పొరేటర్లు కమల్‌భూషణ్, అనిల్‌కుమార్ రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి ఖాజా, నాయకులు కాకర్ల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు మండలంలో నేడు ఎన్నికల ప్రచారం

ఆత్మకూరు: మండలంలోని వేపచెర్ల, వేపచెర్ల ఎగువ తండా, వేపచెర్ల దిగువ తండా, బి.యాలేరు గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రచారం ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని కోరారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

చెన్నేకొత్తపల్లి: ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్థానిక నాయకులు కోరారు. సోమవారం మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను వివరించారు. ప్రస్తుతం అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలతో పాటు మరిన్ని పథకాలు అమలు కావాలంటే తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగనన్నను గెలిపించుకోవాలన్నారు. రాప్తాడు ఎమ్మెల్యేగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎంపీగా బోయ శాంతమ్మను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు గాలి శ్రీనివాసరెడ్డి, జయరామిరెడ్డి, ఎస్టీడీ శ్రీనివాసరెడ్డి, పవన్‌కుమార్ రెడ్డి, మాడెం ప్రకాష్‌రెడ్డి, తాతిరెడ్డి, రమణ, వెంకటేష్, సుబ్బారాయుడు, రామాంజనేయులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



చెన్నేకొత్తపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

కక్కలపల్లి కాలనీ పంచాయతీలో విస్తృత ప్రచారం

రాప్తాడురూరల్: హిందూపురం ఎంపీ అభ్యర్థిని బోయ శాంత, రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి మద్దతుగా సోమవారం సాయంత్రం అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయతీ సచివాలయం–3 పరిధిలో వైఎస్సార్‌సీపీ నాయకురాలు తోపుదుర్తి నయనతారెడ్డి ఇంటింటా ప్రచారం చేపట్టారు. గౌరవ హోమ్స్, గొడుగు ముత్యాలప్ప కాలనీ, దండోరా కాలనీల్లో పర్యటించి ఓట్లు అభ్యర్థించారు. మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కె.శ్రీనివాసులు, సర్పంచ్ తేజశ్విని, ఎంపీటీసీ సభ్యురాలు గాయత్రీ దేవి, ఎంఐఎం అలీ, ఎండీ హసేన్, రామలక్ష్మి, భాను, బి.నాగమణి, లక్ష్మీదేవి, ప్రమీలమ్మ, అన్ను, బాషా, హనుమంతరావు, సలీం, సుహేల్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న తోపుదుర్తి నయనతారెడ్డి

టీడీపీని నమ్మి మోసపోయాం



పాములాయిలో వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



నల్లపరెడ్డి, నాగేశ్వరరెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న తాటిచెర్ల టీడీపీ నాయకులు

- పాములాయిలో 90 మంది వైఎస్సార్‌సీపీలో చేరిక
- తాటిచెర్లలో టీడీపీకి షాక్ ఇచ్చిన ఆ పార్టీ నాయకులు

రాప్తాడురూరల్: మాజీ మంత్రి పరిటాల సునీత మాటలు నమ్మి టీడీపీలో చేరి మోసపోయాం. అందుకే తిరిగి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు అనంతపురం రూరల్ మండలం పాములాయి గ్రామానికి చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. గంటా రామశేషయ్య, పుణ్యవతి, ఉప సర్పంచ్ కలిమిశెట్టి రజిని, వెంకటరమణ, నారాయణ స్వామి, పుల్లన్న, కృష్ణవేణి, రామకృష్ణ, కాంతమ్మ, రాము, నాగేష్, సుశీల, రత్నమ్మ, పప్పూరు పోతలయ్య, శ్రీనివాసులు, రమణమ్మ, కుళ్లాయమ్మ, పెద్దన్న, యశోద, పద్మావతి, బాలు, అంజనమ్మ, కిష్టమ్మ, కొండన్న, ఉమాదేవి, లక్ష్మీనారాయణ, చిన్న నాగమ్మ, బాలకృష్ణ, లక్ష్మి తదితర 50 కుటుంబాల నుంచి 90 మంది టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరంతా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ముందునుంచీ వైఎస్సార్‌సీపీలోనే ఉన్నామని ఇటీవల టీడీపీ వాళ్లు నమ్మించి, ప్రలోభాలకు గురి చేసి తమను పార్టీలో చేర్చుకున్నారన్నారు. కొద్ది రోజుల్లోనే అక్కడ ఉండలేక తిరిగి సొంత పార్టీ వైఎస్సార్‌సీపీలోకి వచ్చామన్నారు.

తాటిచెర్లలో టీడీపీకి షాక్..

రూరల్ మండలం తాటిచెర్లలో ప్రతిపక్ష టీడీపీకి షాక్ తగిలింది. మాజీ ఎంపీటీసీ కుటుంబ సభ్యులు యు.మధుసూదన్‌రెడ్డి, ఈ.హనుమంతరెడ్డి, కె.ఆదినారాయణరెడ్డి, ఎస్.ఈశ్వర్‌రెడ్డి, టి.నారాయణరెడ్డి, ఈ.పరమేశ్వర్‌రెడ్డి, ఈ.ఉమామహేశ్వర్‌రెడ్డి, యు.ఆనందరెడ్డి, డి.వెంకటరామిరెడ్డి టీడీపీకి గుడ్‌బై చెప్పి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి, ఐడీసీ మాజీ చైర్మన్ నల్లపరెడ్డి, పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి నాగేశ్వరరెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

సోములదొడ్డి గ్రామంలో..

సోములదొడ్డి గ్రామంలో టీడీపీకి చెందిన యర్రగుంట్ల కేశవరెడ్డి, వడ్డే అంజినప్ప, కల్లుమడి నారాయణ రెడ్డి కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

బైక్ బోల్తా- ఇద్దరికి గాయాలు

గుత్తి: పట్టణంలోని కర్నూలు రోడ్డులో సోమవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రాజా, రవిచంద్ర అనే ఇద్దరు వ్యక్తులు బైక్‌లో గుత్తి నుంచి కరిడికొండకు వెళుతుండగా కర్నూలు రోడ్డులోని ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలో బైక్ అదుపు తప్పి బోల్తాపడింది. ఘటనలో ఇద్దరూ గాయపడ్డారు. స్థానికులు వెంటనే వారిని ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

పోస్టల్ బ్యాలెట్‌కు విశేష స్పందన



టీటీడీసీ కేంద్రంలో క్యూలో నిల్చున్న ఓటర్లు

రాప్తాడు: పోస్టల్ బ్యాలెట్‌కు ఉద్యోగుల నుంచి విశేష స్పందన లభించింది. రాప్తాడు నియోజకవర్గంలోని రాప్తాడు, కనగానపల్లి, ఆత్మకూరు, అనంతపురం రూరల్, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల నుంచి ఉద్యోగస్తులు భారీగా తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ధర్మవరం పంగల్ రోడ్డులోని టీటీడీసీ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఊపందుకుంది. నాలుగో రోజు సోమవారం 992 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను వినియోగించుకున్నారు. మొదటి రోజు శుక్రవారం 104 మంది ఉద్యోగులు, రెండవ రోజు శనివారం 532 మంది, మూడో రోజు ఆదివారం 651 మంది, నాలుగో రోజు సోమవారం 992 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



ధర్మవరం అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గుర్తుతెలియని 60 ఏళ్ల వయసున్న వ్యక్తి సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఎమ్మెల్యే అనంతను ఆశీర్వదించండి



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అనంత కుటుంబ సభ్యులు

అనంతపురం కార్పొరేషన్: కోవిడ్, వరదల విపత్కర పరిస్థితుల్లో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రజలకు చేసిన సేవలు మరువొద్దు. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా కోవిడ్ వార్డుల్లో పర్యటించి, రోగులకు మెరుగైన వైద్య సేవలందించేలా చర్యలు తీసుకున్నారని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం పాతూరులో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు అనంత మాలతి, అనంత సువర్ణ, అనంత నవ్యత, అనంత మేఘన, అనంత లిఖిత్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర నారాయణను గెలిపించాలన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులతో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

రాప్తాడు: మండలంలోని బొమ్మేపర్తి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, మాజీ డీలర్ నాగరాజు, చిన్మయనగర్‌కు చెందిన హోటల్ నారాయణ, అతని అల్లుడు అంజి, జింకల పద్మక్క టీడీపీని వీడారు. వీరికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హోటల్ నారాయణ, అతని అల్లుడు అంజి, జింకల పద్మక్క మాట్లాడుతూ.. తమను టీడీపీ పార్టీ నాయకులు బెదిరించి టీడీపీ పార్టీ కండువాలు వేయడం జరిగిందన్నారు. ఆ పార్టీలో కొనసాగడం ఇష్టం లేక మళ్లీ తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్నామన్నారు.

వీధిలో కొట్టుకున్న టీడీపీ మహిళలు

అనంతపురం క్రైం: టీడీపీలో పెద్దలే కాదు.. వార్డు స్థాయిలో కూడా వీధిరాజకీయాలు పురుడుపోసుకున్నాయి. సోమవారం అనంతపురం టీడీపీ అర్బన్ అభ్యర్థి సతీమణి 42వ డివిజన్‌లో ప్రచారానికి వెళ్లింది. ఈ క్రమంలో అక్కడి మాజీ కార్పొరేటర్ విజయశ్రీ, మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజశ్విని మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఒకరినొకరు జుట్లు పట్టుకుని కొట్టుకున్నారు. ప్రస్తుతం ఆ వార్డులో దగ్గుపాటి సతీమణితో కలసి విజయశ్రీ రెడ్డి ప్రచారానికి వెళ్లడం చూసి సంఘా తేజశ్విని జీర్ణించుకోలేక పోయింది. ఏకంగా నా వార్డులోకి వచ్చి ఎలా ప్రచారం చేస్తారని మండిపడింది. దీంతో ఇరువర్గాల మధ్య మాటలు తూటాల్లా పేలాయి. ఈ వివాదం కాస్త ముదిరి ఒకరిపై ఒకరు దాడి చేసుకునే స్థాయికి చేరుకుంది. స్థానికులు కలుగజేసుకుని ఇద్దరికి సర్దిచెప్పి అక్కడి నుంచి పంపే ప్రయత్నం చేసినా ఫలితం లేక పోయింది. దీంతో చేసేది లేక దగ్గుపాటి సతీమణి ఇద్దరికి రెండు చేతులు జోడించి నమస్కరించి అక్కడి నుంచి వెళ్లిపోయింది. విచిత్రమేమింటంటే 2018 ఎన్నికల్లో సంఘా తేజశ్వినిని 42వ వార్డులో గెలిపించడానికి మాజీ కార్పొరేటర్ విజయశ్రీరెడ్డి తీవ్రంగా శ్రమించింది.

ఐదుగురి సస్పెన్షన్

అనంతపురం అర్బన్: ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించిన వారిపై చర్యల్లో భాగంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.వినోద్‌కుమార్ సోమవారం నలుగురు వలంటీర్లు, ఒక కాంట్రాక్టు ఉద్యోగిని సస్పెండ్ చేశారు. డి.హీరేహాళ్ మండలం కల్యం గ్రామ వలంటీర్లు అజయ్‌బాబు, ఎస్.మోహన్, యు.ఈశ్వర్, గొర్ల అశోక్‌ను సస్పెన్షన్‌కు గురయ్యారు. నార్పల మండలం గూగుడు గ్రామం కుళ్లాయిస్వామి దేవస్థానంలో భజంత్రీగా (డప్పు వాయిద్య కారుడు) పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగి పి.రాజేష్‌ను సస్పెండ్ చేశారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, పోలీసు బృందాలు ఇప్పటి వరకు రూ.5,80,61,423 నగదు, ఈఎస్ఎంఎస్ ద్వారా రూ.26.16 లక్షలు విలువ చేసే మద్యం సీజ్ చేశారు.

ప్రారంభం
నాగార్జున క్లినిక్
డా॥ కె. నాగార్జునరెడ్డి, M.B.B.S., M.D., (జనరల్ ఫిజీషియన్)
సాయినగర్, 'O' క్రాస్, మహిమ సర్జికల్స్ ప్రక్కన, అనంతపురము.
ప్రారంభ సందర్భంగా షుగర్, బి.పి., థైరాయిడ్ మొదలగు అన్ని రకాల వ్యాధులకు సా॥ 5 గం॥ నుండి 9గం॥ల వరకు ఉచితంగా చూడబడును.
ఉచిత ఆఫర్ 7, 8 తేదీలు. టోకెన్ కొరకు సెల్: 7989613091, 6281267589

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
అనంతపురము డివిజన్
9912220719, 9912220732, 9912220724,
9010223702, 9010567770, 9010588846, 9912220727

రాకెట్ల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తా



రాకెట్ల రోడ్‌షోలో ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వకు స్వాగతం పలుకుతున్న నాయకులు, కార్యకర్తలు

- ప్రచార సభలో ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వ, జెడ్పీచైర్‌పర్సన్ గిరిజమ్మ

ఉరవకొండ: నా సొంతూరు రాకెట్ల గ్రామ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేసి, అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని ఎమ్మెల్యే అభ్యర్థి సొంతూరు రాకెట్ల, రాకెట్ల తండాలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ ప్రచార కార్యక్రమానికి జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ హాజరయ్యారు. ఈసందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు అశోక్, దెయ్యాల నాగరాజు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు తదితరులు భారీ గజమాలతో ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వ, జడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు.

హంద్రీనీవా ద్వారా నీరందించాలన్నదే లక్ష్యం..

అనంతరం నిర్వహించిన రోడ్‌షోను ఉద్దేశించి ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఈఐదేళ్ల కాలంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా ఒక్క రాకెట్ల గ్రామానికే రూ.31.80 కోట్లు అందించామన్నారు. గ్రామంలోని రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ద్వారా రూ.5.74 కోట్లు అందిందన్నారు. పింఛన్ల రూపంలో రాకెట్లకు రూ. 9కోట్లు అందించామన్నారు. రాకెట్ల, ఆమిద్యాల, కొకుంట్ల గ్రామ రైతుల భూములకు హంద్రీనీవా ద్వారా నీరు అందించాలన్న లక్ష్యంగా లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయించామన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే విశ్వన్నను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్నారు. రాకెట్ల గ్రామ ప్రజలు విశ్వన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, రాకెట్ల తండా నాయకులు శీనానాయక్ తదితరులు పాల్గొన్నారు.



గంజికుంటలో ప్రచారం చేస్తున్న నాయకులు

గంజికుంటలో ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం

వజ్రకరూరు: మండలంలోని గంజికుంటలో మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి శైలజారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుశీలమ్మ తదితరులు సోమవారం ప్రచారం చేశారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి,ఎంపీ అభ్యర్థి శంకర నారాయణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలోఎంపీపీ రమావత్‌దేవి, మాజీ ఎంపీటీసీ రామాంజనేయులు, మాజీ సర్పంచు ఆవుల వెంకట్రాముడు, మహిళా విభాగం కార్యదర్శి పార్వ తి, సర్పంచులు సురేంద్ర, కమలమ్మ, ఎస్టీసెల్ కార్యదర్శి సామానాయక్, నాయకులు వెంకటేశులు, మల్లిరెడ్డి, శ్రీకాంత్, పెన్నోబుళేసు, వేణు, రాజన్న, ఉప్పరరాముడు, మల్లేష్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను మళ్లీ ఆదరించండి



నల్లదాసరపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వైవీఆర్



పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే వైవీఆర్

- ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లు రూరల్: సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ప్రజల కోసం పరితపించే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ప్రజలు మంచి మనసుతో ఆదరించాలని ఎమ్మెల్యే వైవీఆర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం మండలంలోని నల్లదాసరపల్లిలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో అడుగడుగునా ప్రజలకు అభివాదం చేస్తూ వైఎస్సార్‌సీపీకి ఓటువేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా శంకర నారాయణను గెలిపించాలన్నారు. సాధ్యం కాని హామీలను ఆశ చూపి మాయ మాటలతో మోసం చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నాడని, ప్రజలు నమ్మొద్దని సూచించారు. గతంలో హామీలని ఇచ్చి అమలు చేయకుండా మాట తప్పిన ఘనత చంద్రబాబు సొంతం అని గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి చెప్పిన ప్రతి హామీని నెరవేర్చిన జగన్‌కు అండగా నిలచి, బంగారు భవిష్యత్తును మీ సొంతం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాదిలింగేశ్వర బాబు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నక్కా భీమలింగప్ప, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, మండల కన్వీనర్ మోహన్‌రావు, సర్పంచ్ ఎర లింగమ్మ, కిసాన్‌సెల్ జిల్లా కార్యదర్శి సోమిరెడ్డి, జయరామిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

గుంతకల్లు మండలంలోని ఓబుళాపురం గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు ఎమ్మెల్యే వైవీఆర్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఓబుళాపురం గ్రామానికి చెందిన కురువ పెద్దిరాజు, వెంకటరాముడు మరికొందరితో కలిసి సర్పంచ్ రమేష్ రెడ్డి, వైస్ సర్పంచ్ మణెమ్మ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైవీఆర్ పార్టీ కండువాలతో సాదరంగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సీఎం జగన్‌తోనే సంక్షేమం



ఊబిచెర్లలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ, నాయకులు

గుత్తి రూరల్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు చిదంబరి, సుమలత, అప్పా వెంకటేష్, మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ సునీలయాదవ్ అన్నారు. సోమవారం మండలంలో ని ఊబిచెర్ల, బ్రాహ్మణపల్లి, చెర్లోపల్లి గ్రామాల్లో వారు ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అనంతపురం ఎంపీగా శంకర నారాయణ, ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నాగేశ్వరమ్మ, పార్టీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, నాయకులు రామరంగారెడ్డి, నారాయణస్వామి, రామకృష్ణ, ఓబులేసు, బేడల వెంకట్రాముడు, రాముయాదవ్, సుభాష్‌రెడ్డి, మల్లయ్యయాదవ్, ప్రవీణ్‌కుమార్ యాదవ్, విశ్వనాథ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన హోం ఓటింగ్



పామిడిలో హోం ఓటింగ్ నిర్వహిస్తున్న ఎన్నికల అధికారులు

పామిడి: మండలంలో రెండురోజులుగా పీఓ ఎస్ జయానాయక్ ఆధ్వర్యంలో 85 సంవత్సరాలు దాటిన వృద్ధులకు, దివ్యాంగులకు నిర్వహిస్తున్న హోమ్ ఓటింగ్ సోమవారం ముగిసింది. మొత్తం 21 మందికి గానూ మొదటిరోజు ఆదివారం 11 మంది, సోమవారం 9 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఈకార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, పోలీసు లు పాల్గొన్నారు.

విశ్వన్న గెలుపు కోసం జోరుగా ప్రచారం



బ్రాహ్మణపల్లిలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎంపీపీ నారాయణ రెడ్డి, నేతలు

కూడేరు: మండలంలోని కురుట్లపల్లి, బ్రాహ్మణపల్లిలో విశ్వేశ్వరరెడ్డిని గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం జోరుగా ప్రచారం చేశారు. కరుట్లపల్లి, బ్రాహ్మణపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకులు నారాయణ రెడ్డి, , నిర్మలమ్మ, రామచంద్రారెడ్డి, ఓబుళమ్మ, పద్మావతి, అక్కులన్న , ఎంసీ ఆంజనేయులు, శంకరయ్య,గంగాధర్, దేవేంద్ర, తుప్పటి హరీష్, బాషా, చంద్రమోహన్ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వ ప్రచారం

వజ్రకరూరు: గంజికుంట, తట్రకల్లు, వజ్రకరూరు, బోడిసానిపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరెడ్డి మంగళవారం ప్రచారం చేయనున్నట్లు మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటలకు తట్రకల్లు, గం జికుంట గ్రామాల్లో ప్రచారం ఉంటుందని, మధ్యాహ్నం 3 గంటలకు వజ్రకరూరు, బోడిసానిపల్లి గ్రామాల్లో ప్రచారం చేయనున్నట్లు తెలిపారు.

ఇద్దరికి గాయాలు

గుత్తి: పట్టణంలోని కర్నూలు రోడ్డులో సోమవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రాజా, రవిచంద్ర అనే ఇద్దరు వ్యక్తులు బైక్‌లో గుత్తి నుంచి కరిడికొండకు వెళుతుండగా కర్నూలు రోడ్డులోని ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలో బైక్ అదుపు తప్పి బోల్తాపడింది. ఘటనలో ఇద్దరూ గాయపడ్డారు. స్థానికులు వెంటనే వారిని ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

వైఎస్సార్‌సీపీ ప్రభంజనం ఖాయం

- ఎన్నికల ప్రచారంలో యువనేత వై.ప్రణయ్‌రెడ్డి

ఉరవకొండ: ఎన్నికల్లో నియోజకవర్గంలో ఫ్యాన్ ప్రభంజనం ఖాయం అని ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డిని ప్రజలు భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపిస్తారని యువనేత వై.ప్రణయ్‌రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని 4వ వార్డులో ఉపసర్పంచ్ వన్నప్ప, వార్డు నాయకులు గాదిలింగ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఎస్సీ కాలనీల్లో ప్రణయ్‌రెడ్డి ప్రచారం ..

స్థానిక ఎస్సీ కాలనీలోని మూగ బసవన్న కట్ట వద్ద నుంచి యువనేత ప్రణయ్‌రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మేజర్ పంచాయతీ సర్పంచ్ లలితమ్మ, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, ఎంపీటీసీ వెంకటేష్ ఆధ్వర్యంలో యువనేతకు భారీ గజమాలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, మండల సమన్వయ కర్త ఓబన్న, తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీకాలనీలో ఇంటింటా ప్రచారం చేస్తున్న యువనేత ప్రణయ్‌రెడ్డి



పాల్తూరులోప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

విడపనకల్లు మండలంలో ప్రచారం...

విడపనకల్లు: మండలంలోని పాల్తూరు, విడపనకల్లు, గడేకల్లు, పాలికి, చీకలగురికి, ఉండబండ, డొనేకల్లు, కడదరబెంచి, వి.కొత్తకోట తదితర గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డిని గెలిపించాలని ఎంపీపీ కరణం పుష్పావతి,జేసీఎస్ కన్వీనర్ భరత్‌రెడ్డి, దేశాయ్ సిద్దార్థ, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు సుంకన్న, మాజీ వైస్ ఎంపీపీ ఓబుళేసు కోరారు. ఆర్.కొట్టాల, పెద్ద కొట్టాలపల్లి, వేల్పుమడుగు, తదితర గ్రామాల్లో మండల కన్వీనర్ బసన్న,దేశాయ్ చంద్రనాథ్, గాజుల చిన్న వెంకటేశులు, భీంరెడ్డి,కేసన్న, భీంరావు ప్రచారం చేశారు. ప్రచారంలో ఎంపీటీసీలు కురుబ కళావతి, రాజమ్మ, రఘురాం, ఆంజనేయులు, వడ్డే మడకశిర, నరేంద్రరెడ్డి, రాజశేఖర్, ఓబుళేసు, సర్పంచు తాసి సుశీల, గీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

15 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న యువనేత ప్రణయ్ రెడ్డి

కూడేరు: అనంతపురంలో యువనేత ప్రణయ్‌రెడ్డి సమక్షంలో కలగ్లకు చెందిన 15 టీడీపీ కుటుంబాలు సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి ప్రణయ్ రెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. గార్లదిన్నె కిష్టయ్య, శేఖన్న, శ్రీనివాసులు, వెంకటేష్, భాస్కర్ నాయక్ , రాజు, రామన్న,గోపాల్, నాగరాజు, వన్నూరప్పలు పార్టీలో చేరారు.

వేసవిలో నీటి ఎద్దడి రానీయొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సుబ్బరాజు

బెళుగుప్ప: మండలంలోని గ్రామాల్లో వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎంపీడీఓ సుబ్బరాజు పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పెద్దన్న అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రధాన శాఖలు వ్యవసాయం, మండల పరిషత్, ఎన్ఆర్ఈజీఎస్, ఆడబ్ల్యూఎస్, విద్యుత్ తదితర శాఖల అధికారులు మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పుష్పావతి, ఏపీఓ సూర్యప్రకాశ్, విద్యుత్ ఏఈ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను మరోసారి సీఎం చేసుకుందాం

పామిడి: జగనన్నను మరోసారి సీఎంగా ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై రాజశేఖర్‌రెడ్డి కోరారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో ఓ బైబిల్, ఖురాన్, భగవద్గీత వంటిదన్నారు. 2019 ఎన్నికలో జగనన్న ఇచ్చి హామీల్లో 99 శాతం నెరవేర్చారన్నారు. చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మొద్దు అన్నారు. కార్యక్రమంలో గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గౌరప్ప, జ్ఞానేశ్వర్, హరినాథ్, చంద్రశేఖర్‌రెడ్డి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

బెళుగుప్ప: మండలంలోని గ్రామాల్లో ఎన్నికల వేళ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని ఉరవకొండ రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ కాలనీలో పోలీసు బలగాలతో బెళుగుప్ప ఎస్ఐ శివతో కలిసి సీఐ కవాతు నిర్వహించారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



ఎమ్మెల్సీ శివరామిరెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరిన పీ కొత్తపల్లివాసులు

పామిడి: మండలంలోని పీ కొత్తపల్లి గ్రామానికి చెందిన పలు టీడీపీ కుటుంబాలు సోమవారం రాత్రి వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. గుత్తిమార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో బి.సూర్యనారాయణ, ఎం.అమర్నాథ్‌రెడ్డి, బి.రవి, బి.కార్తీక్ తదితర టీడీపీ కుటుంబాల వారికి ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం జగన్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలోకి చేరామన్నారు. ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డిని, ఎంపీగా ఎం శంకరనారాయణ విజయానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో వైఎస్సార్‌సీపీ నాయకులు

గుత్తి రూరల్: మండలంలోని ఊబిచెర్ల, బ్రాహ్మణపల్లికి చెందిన టీడీపీలు వైఎస్సార్‌సీపీలో చేరారు. సోమవారం ఆయా గ్రామాల్లో జరిగిన ప్రచారంలో ఊబిచెర్ల గ్రామానికి చెందిన మైల రంగస్వామితో పాటు నాలుగు కుటుంబాలు, బ్రాహ్మణపల్లిలో కదిరి నరసింహులు కుటుంబసభ్యులు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎంపీపీ విశాలాక్షి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మల్లయ్యయాదవ్, సుభాష్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, ప్రవీణ్‌కుమార్‌యాదవ్, మార్కెట్ యార్డు చైర్మన్ సునీలయాదవ్ పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రామరాజ్యం



పీ కొండాపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు



20వ వార్డులో ప్రచారం చేస్తున్న దృశ్యం

పామిడి: ముఖ్యమంత్రి సీఎం జగన్‌తోనే రామరాజ్యం సాధ్యమని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ సీబీ జానకిరామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూధన్‌రెడ్డి, పట్టణ, రూరల్ కన్వీనర్లు జోజోడే కుమార్, కే నారాయణరెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం పీ కొండాపురంలో పార్టీ సీనియర్ నాయకుడు సునీల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో 1వవార్డు ఇన్‌చార్జ్ మునగల రంగనాయకులు, పట్టణ బూత్ కన్వీనర్ గోగుల మల్లికార్జున సారథ్యంలో ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డికి, అనంతపురం ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలన్నారు. సంక్షేమ సారథి జగన్‌ను మరోసారి సీఎంగా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పామిడిలో ముమ్మర ప్రచారం

పామిడిలోని 20వార్డులో సోమవారం వైఎస్సార్‌సీపీ విజయం కోసం ముమ్మర ప్రచారం చేశారు. పార్టీ పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్ ఆధ్వర్యంలో ఆవార్డు ఇన్‌చార్జ్ రామ్‌నాథ్‌రెడ్డి సారథ్యంలో పార్టీశ్రేణులు ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యేగా వై వెంకట్రామిరెడ్డి, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో 5, 6, 7వ వార్డు ఇన్‌చార్జ్‌లు పార్వతీశ్వర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, శివ యాదవ్, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు మూలి నాగేశ్వర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డి, నాగరాజు, రామాంజి, ఖాశీం తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల ప్రచారం



గుత్తి ఆర్ఎస్‌లోని 6వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



గుత్తిలోని 21వ వార్డులో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు , కార్యకర్తలు

గుత్తి: గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రచారాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్ చైర్మన్లు బిందె వరలక్ష్మి, పద్మలత, గుత్తి ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి, జిల్లా నాయకుడు రాజ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్ల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ సారథి వైఎస్ జగన్‌ను మరోసారి సీఎం చేసుకోవాలన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గుంతకల్లు ఎమ్మెల్యేగా వెంకటరామిరెడ్డి, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ సభ్యుడు ప్రవీణ్‌కుమార్ రెడ్డి, పట్టణ, పార్టీ మండల కన్వీనర్లు పీరా, గోవర్ధన్‌రెడ్డి, పట్టణ, మండల సచివాలయ కన్వీనర్లు రంగస్వామి, సుభాష్‌రెడ్డి, నాయకులు మధుసూదన్‌రెడ్డి, గురుప్రసాద్‌యాదవ్, రంగప్రసాద్‌రాయల్, సీపీ రంగారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, శామ్యూల్, జీఎం బాషా, గాలీబ్, వెంకీ, శేషు, గద్దల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ ఓటింగ్‌కు గడువు పొడిగింపు

గుంతకల్లు: పోస్టల్ బ్యాలెట్ వినియోగించే ఉద్యోగులకు ఈ నెల 8 వరకూ గడువు పొడిగించినట్లు నోడల్ ఆఫీసర్ చంద్రశేఖర్ నాయక్ సోమవారం తెలిపారు. స్థానిక డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణన్ హైస్కూల్‌లో గుంతకల్లు అసెంబ్లీ నియోజకవర్గ ఫెసిలిటేషన్ కేంద్రంలో నాలుగో రోజు 733 పోస్టల్ ఓటింగ్ నమోదయ్యాయన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పీఓ, ఏపీఓ, ఓపీఓలు 2,295 మంది దరఖాస్తు చేసుకోగా ఇప్పటివరకు 1,916 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక దివ్యాంగులు, 85 ఏళ్ల పైబడిన ఓటర్లు నియోజకవర్గ వ్యాప్తంగా 276 మంది దరఖాస్తు చేసుకోగా 142 మంది ఓటు వేశారన్నారు. అలాగే ఎన్నికల విధుల్లో పాల్గొనే డ్రైవర్లు, క్లీనర్లు, వీడియోగ్రాఫర్లు 101 మంది పోస్టల్ ఓటింగ్‌ను వినియోగించుకున్నారని ఆయన తెలిపారు.

వైవీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి



7వ వార్డులో ప్రచారం చేస్తున్న నైరుతిరెడ్డి, వైకుంఠం మల్లికార్జున

గుంతకల్లుటౌన్: నియోజకవర్గంలో శాశ్వతంగా నిలిచిపోయేలా అభివృద్ధి పనులు చేసిన ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆలూరు వైఎస్సార్‌సీపీ నేత వైకుంఠం మల్లికార్జున, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి కోరారు. పట్టణంలోని 7వ వార్డు కౌన్సిలర్ కె.లింగన్న ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకుల బూటకపు హామీలను నమ్మి మోసపోవద్దన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీగా శంకరనారాయణ, ఎమ్మెల్యేగా వైవీఆర్‌ను ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్వీఆర్ మోహన్, నాయకులు మహదేవ, సాంబ, కసాపురం ట్రస్టీబోర్డు సభ్యుడు పాటిల్ మల్లికార్జునరెడ్డి, దశరథరెడ్డి, నారాయణస్వామి, వడ్డేవెంకటేష్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

Format C-1
(for candidate to publish in Newspapers ,TV)

Declaration about criminal cases:

(As per the Judgment dated 25 th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **YALLA REDDY GARI VENKATARAMA REDDY**
D.No. 20-184-15-B, Hanumesh Nagar,
GUNTAKAL-515801.

Name of political party : YUVAJANA SRAMIKA RYTHU CONGRESS (YSRCP)
(Independent candidates should write "Independent" here)

Name of Election : **To the legislative Assembly of Andhra Pradesh State-2024**

Name of Constituency : **150-GUNTAKAL**

I, **YALLA REDDY GARI VENKATARAMA REDDY** (name of candidate), A candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl. No	Pending criminal cases			Details about cases of conviction for criminal offences	
	Name of Court	Case No. and status of case	Section(s) of Acts concerned and brief description of offence(s)	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed
1	Spl. Judicial 1st Class magistrate court for Railways, Guntakal.	S.T.C No.797/18 for examination of the accused and it is posted to 27-03-2019.	U/S 147,174(a) of Railway Property (unlawful) Act 1966. Section 147: trespassing into railway premises without lawful authority. Section 174(a): Picketing or during any rail roko agitation. "Agitating for Special Status to AP State".	NOT APPLICABLE	NOT APPLICABLE

*In the case of election to council of states or election to legislative council by MLAs, mention the election concerned in place of name of constituency.

Note: (i) Details should be given separately for each case in separate rows.
(ii) The matter in newspapers should be in font size of at least 12.

Sd/- YALLA REDDY GARI VENKATARAMA REDDY